## జనవరి 25లోపు సీఎమ్మార్ పూర్తి చేయాలి

● అదనపు కలెక్టర్ శ్రీనివాస్

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నల్లగొండ, డిసెంబర్ 28: జనవరి 25లోపు పెండింగ్‌లో ఉన్న సీఎమ్మార్ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ మిల్లర్లను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో పౌర సరఫరాల అధికారులతో కలిసి సీఎమ్మార్‌పై మిల్లర్లతో ఆయన సమీక్షించారు. 2023-24 సంవత్సరానికి సంబంధించి వానకాలం సీఎమ్మార్ పూర్తి అయినప్పటికీ యాసంగికి సంబంధించి 15 శాతం పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి సన్న ధాన్యం కేటాయించిన మిల్లర్లు వెంటనే మిల్లింగ్ చేసి ఎప్పటికప్పుడు బియ్యం డెలివరీ చేయాలని ఆదేశించారు. రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం ఇవ్వాల్సి ఉన్న నేపథ్యంలో మిల్లర్లు ఆలస్యం చేయవద్దని సూచించారు. డీఎస్ఓ వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై డీఎం హరీశ్ పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అనుమతులు లేని నిర్మాణాల కూల్చివేత

● సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

నిర్మాణాలను కూల్చివేస్తున్న మున్సిపల్ అధికారులు

మిర్యాలగూడ, డిసెంబర్ 28: మున్సిపాలిటీ అనుమతులు లేకుండా సాగర్‌రోడ్డులో నిర్మించిన అక్రమ నిర్మాణాలను జిల్లా టాస్క్‌ఫోర్స్ టీం ఆధ్వర్యంలో కూల్చివేసినట్లు సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ తెలిపారు. శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సాగర్‌రోడ్డులో మున్సిపాలిటీ అనుమతులు లేకుండా, ట్రేడ్ లైసెన్స్ లేకుండా దుకాణాన్ని ఏర్పాటు చేయగా రెండు నెలల క్రితం మున్సిపాలిటీ నుంచి వారికి నోటీసులు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ నెల 18న మరోసారి నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా దుకాణ సముదాయాన్ని ఏర్పాటు చేయడం వల్లే దానిని తొలగించినట్లు వివరించారు. నిర్మాణాలు చేపట్టే ముందు ఇంటి యజమానులు మున్సిపాలిటీ అనుమతులు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ యూసుఫ్, తాసీల్దార్ హరిబాబు పాల్గొన్నారు.

## కేజీబీవీని సందర్శించిన డీఈఓ భిక్షపతి

కేజీబీవీ విద్యార్థినులతో మాట్లాడుతున్న డీఈఓ భిక్షపతి

నిడమనూరు, డిసెంబర్ 28 : మండల కేంద్రంలోని కేజీబీవీని శనివారం డీఈఓ భిక్షపతి సందర్శించారు. పాఠశాల పరిసరాలు, వంటగది, స్టోర్‌రూమ్‌ను ఆయన పరిశీలించారు. మధ్యాహ్నభోజనం రుచి చూసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. 9,10 తరగతుల విద్యార్థులతో మాట్లాడి చదువుపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఆయన వెంట ఎంఈఓ వెంకన్న ఉన్నారు.

## పశువులకు వ్యాధులు రాకుండా జాగ్రత్త వహించాలి

● ఏడీ శంకర్‌రావు

యాద్గర్‌పల్లిలో పశువైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఏడీ శంకర్‌రావు

మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 28 : చలి కాలంలో పశువులకు వ్యాధులు రాకుండా జాగ్రత్త వహించాలని పశు సంవర్ధకశాఖ ఏడీ ఎం. శంకర్‌రావు సూచించారు. శనివారం మండలంలోని యాద్గార్‌పల్లిలో పశు సంవర్ధకశాఖ, పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన పశు వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పశువులను చలికాలంలో ఆరుబయట కాకుండా కొట్టాల్లో ఉంచాలని , దోమలు కుట్టకుండ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వైద్యశిబిరంలో 25 పశువులకు చికిత్స అందించారు. 65 దూడలకు నట్టల నివారణ మందు తాపించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు గాయం ఉపేందర్ రెడ్డి, పశు వైద్యులు జ్ఞానేశ్వ రప్రసాద్, నాయిని దుర్గారమాదేవి, జేవీఓ జానిపాషా, సుభాన, శ్రీకాంత్, నారాయణ, రైతులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ గురుకులాన్ని చిట్యాలకు కేటాయించాలి

● అఖిలపక్ష నాయకుల తీర్మానం

చిట్యాల, డిసెంబర్ 28 : నకిరేకల్ నియోజకవర్గానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలను చిట్యాల మండలానికి కేటాయించాలని అఖిలపక్ష నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం చిట్యాలలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ నియోకవర్గంలోని అన్ని మండలాల్లో ప్రభుత్వ గురుకుల పాఠశాలలు ఉండగా చిట్యాల మండలంలో ఒక్క గురుకులం కూడా లేదన్నారు. జాతీయరహదారిపై ఉన్న చిట్యాల మండలంలో గురుకులం ఏర్పాటు చేస్తే అందరికీ అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు. రుద్రవరం సునీల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వివిధ పార్టీల నాయకులు పొన్నం లక్ష్మయ్య, పోకల దేవదాసు, జిట్ట నగేశ్, అవిశెట్టి శంకరయ్య, మల్లం మహేశ్ పాల్గొన్నారు.


**PUBLIC NOTICE**

Under the instructions of my client, **Mr. N.Janardhan,** this notice is hereby given to the general public that my client is the owner of the property being All that the All that the House No. 2-5-24, in Sy.No. 231, admeasuring 107 Sq.yds. with a built up area of 485.625 Sft. of RCC Roof, situated at Jamkhanguda, Bhongir Town and Mandal, Yadadri Bhuvanagiri District having acquired the same vide a Registered Release Deed Doc.No. 1700 of 2019, Dated 30-01-2019 from his siblings, Mr. N.Narsimha, Mr. N.Purshotham and Mrs. N.Renuka.

One, Mr. N.Venkataiahwas the owner of All that the House No. 2-5-24, in Sy.No. 231, admeasuring 107 Sq.yds. with a built up area of 485.625 Sft. of RCC Roof, Situated at Jamkhanguda, Bhongir Town and Mandal, Yadadri Bhuvanagiri District having acquired the same through inheritance from his ancestors and it is his ancestral property. Later Mr. N.Venkataiah has expired on 21-12-2002 as evident vide Death Certificate Regn. No. 1479, Dated 20-01-2003, issued by Bhongir Muncipality; leaving behind the his children i.e., Mr. N.Janardhan, Mr. N.Narsimha, Mr. N.Purshotham and Mrs. N.Renuka as his legal heirs as evident vide Family Member Certificate vide File No. C/443/2015, issued by Tahsildar, Bhongir Mandal.

It is informed to the general public that my client, intends avail a loan on the property from Bank/NBFC/FI and hence if any person/s or any institution is having any valid objections, interest, right, claims or title, over the property mentioned herein above; may please contact the under signed with all the relevant supporting documents within **07 days,** failing which my client, **Mr. N.Janardhan** will proceed with the loan and objections if any, received thereafter, will not be considered.

**SRIRAM REGANI, Advocate**
Flat No. 307, MNK'S Vittal's Central Court, New Bhoiguda, Secunderabad, PIN Code: 500 003, **Contact: 9849781090,**
E-Mail: sriramregani@gmail.com



నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**WANTED**
★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338986-All

**LAND FOR SALE**
★గరికపాడు గ్రామంలో (APCRDA West Zone) 2 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకం. వెంచర్లకు అనువైనది. NH-65కు 900 మీటర్లు. ఎకరం: Rs. 75 లక్షలు. 9908271237.
NT-338987

**SSC ఒరిజినల్ మెమో పోయినది**
చెరుపల్లి బాలకృష్ణ, S/o. చంద్రమౌళి, నాకు సంబంధించిన ఒరిజినల్ SSC మెమో మా ఇంటి దగ్గర నుండి మిర్యాలగూడ బస్టాండ్‌కు బైక్‌పై వెళుతుండగా పోయినది దొరికినవారు. సంప్రదించండి.
సెల్:6281782896

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినంత మేరకు క్షుణ్ణంగా విచారించడం కోసం సదరు వ్యక్తులు లేదా సంస్థలతో సంబంధాలు పెట్టుకునే ముందు మరియు ఏదైనా సంబంధం ఏర్పరచుకునే ముందు మీ వంతు జాగ్రత్తలు తీసుకోవడం మీ బాధ్యత. మీ డబ్బు లేదా విలువైన వస్తువులను బదిలీ చేయడం లేదా డిపాజిట్ చేయడం వంటి విషయాలలో పాఠకులు జాగ్రత్త వహించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | పోచంపల్లి : 9182777638


## పారిశుధ్యం, తాగునీటిపై పర్యవేక్షణ చేయండి

● కలెక్టర్ ఇలా త్రిపాఠి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ, డిసెంబర్ 28: మండల పంచాయతీ అధికారులు ప్రతిరోజు గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీటిపై పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎంపీఓలతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. సమాచారం లేకుండా గైర్హాజరైన ఎంపీఓల సర్వీసును డైస్ నాన్ కింద పరిగణిస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో చేపట్టే పనుల్లో నాణ్యత ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. డివిజినల్ పంచాయతీ అధికారులు వారి పరిధిలోని గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీటి సమస్యలు ఉంటే గుర్తించి పరిష్కరించాలన్నారు. జనవరి 15 లోపు పన్ను వసూళ్లు పూర్తి చేయాలని, ఈ నెల 31లోపు అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్, డీపీఓ మురళి , అధికారులు పాల్గొన్నారు.

### లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలి

నల్లగొండ : నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలో రెండు లేదా మూడు మోడల్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఇండ్లను లబ్ధిదారులకు కేటాయించే విధంగా తాసీల్దార్లు జాబితా రూపొందించాలన్నారు. జాబితా పూర్తి పారదర్శకంగా ఉండాలన్నారు. గతంలో ఇండ్ల పట్టాలు పొందిన వారు ప్రస్తుతం నిర్వహిస్తున్న సర్వేలో ఇండ్లు నిర్మించుకునేందుకు వివరాలు ఇస్తున్నారని, అలాంటి వాటికి సంబంధించి మరోసారి క్షేత్ర స్థాయికి వెళ్లి విచారణ చేయాలన్నారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, పీఆర్ఈఈ తిరుపతయ్య, ట్రాన్స్‌కో ఎస్ఈ వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

## నేడు నల్లగొండలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

నల్లగొండ సిటీ, డిసెంబరు 28: పట్టణంలో పలు ప్రాంతాల్లో 11 కేవీ లైన్ మరమ్మతు పనులు చేపడుతున్నందున ఆదివారం ఉదమయం 10 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ వేణుగోపాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని మిర్యాలగూడరోడ్డు, ప్రకాశంబజార్, మాన్యంచెల్క ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ఫిబ్రవరి 14లోగా డిగ్రీ పరీక్ష ఫీజు చెల్లింపునకు అవకాశం

రామగిరి, డిసెంబర్ 28: మహాత్మాగాంధీ యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ ఇయర్‌వైజ్, సీబీసీఎస్ విధానంలో పూర్తి చేసి ఉత్తీర్ణులు కాని విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించే అవకాశం కల్పించినట్లు ఎంజీయూ పరీక్షల నియంత్రణాధికారి జి.ఉపేందర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2011 నుంచి 2016, 2016 నుంచి 2020వరకు నాన్ సీబీసీఎస్, సీబీసీఎస్ డిగ్రీ విద్యార్థులు ఫీజు చెల్లించి పరీక్షలు రాసేందుకు ఇదే చివరి అవకాశమని పేర్కొన్నారు. ఫీజులను ఫిబ్రవరి 12, 2025లోగా చెల్లించాలని సూచించారు. పూర్తి వివరాలకు తాము చదివిన డిగ్రీ కళాశాలలో సంప్రదించాలని పేర్కొన్నారు.

## వృద్ధాప్యంలో ఉన్న మహిళల ఆరోగ్యంపై అవగాహన

నార్కట్‌పల్లి, డిసెంబర్ 28 : మండల కేంద్రంలోని కామినేని వైద్య విద్యా కళాశాలలో శనివారం వృద్ధాప్య మహిళలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలపై డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. మహిళలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి సలహాలు అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బాబాసాహెబ్, డాక్టర్ కల్నల్, డాక్టర్ లూథర్, పీవీ రామ్మోహన్, మారుతీశర్మ పాల్గొన్నారు.

## రెండు దుకాణాల్లో చోరీ

నార్కట్‌పల్లి, డిసెంబర్ 28 : మండల కేంద్రంలోని రెండు దుకాణాల్లో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి రూ.15 వేలు ఎత్తుకెళ్లిన ఘటన శనివారం వెలుగు చూసింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌కు ఎదురుగా ఉన్న సందీప్ టెక్స్‌టైల్స్, బండారు శ్రీనివాస్ కిరాణా దుకాణాలకు వేసిన తాళాలను శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పగులగొట్టి లోనికి ప్రవేశించారు. బట్టల షాపులో ఉన్న రూ.9500, కిరాణా షాపులో రూ.4500ను ఎత్తుకెళ్లారు. శనివారం ఉదయం షాపునకు వచ్చిన యజమానులు తమ దుకాణాల్లో చోరీ జరిగినట్లు గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించారు.

## కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య

నార్కట్‌పల్లి, డిసెంబర్ 28 : కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నార్కట్‌పల్లి మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నార్కట్‌పల్లికి చెందిన షాహీన(31) వివాహం అదే గ్రామానికి చెందిన ఎండీ గౌస్‌తో 15 ఏండ్ల క్రితం జరిగింది. కొంత కాలంగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. చాలా సందర్భాల్లో పెద్ద మనుషులు జోక్యం చేసుకొని సర్ది చెప్పారు. గొడవలు కుటుంబ కలహాలు కొనసాగుతుండడంతో మనస్తాపంతో షాహీన శుక్రవారం రాత్రి తన ఇంట్లో చీరతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఆమెకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. మృతురాలి తండ్రి ఎస్‌కే. మహ్మద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ క్రాంతికుమార్ తెలిపారు.

## అన్ని రంగాల్లో నల్లగొండ పట్టణ అభివృద్ధి

-మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

నీలగిరి, డిసెంబర్ 28 : నల్లగొండ పట్టణాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తాను చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సంవత్సర కాలంలో మూడు నెలలు ఎన్నికల కోడ్ వచ్చిందన్నారు. ప్రస్తుతం రూ. 216 కోట్లతో 15 వార్డుల్లో 182 కిలోమీటర్ల అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. రూ. 56 కోట్లతో 9 ట్యాంకుల నిర్మాణం చేపట్టామని, ఇవి పూర్తయితే పట్టణంలో ప్రజలకు ప్రతిరోజు తాగునీరు అందించేందుకు వీలు కలుగుతుందని చెప్పారు. అంతకుముందు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముజాహిద్ అలీ మృతికి సంతాపం తెలిపారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్, ఈఈ రాములు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## శాలిలింగోటంలో బెల్ట్‌షాపులను నిషేధించాలని తీర్మానం

పంచాయతీ కార్యదర్శికి తీర్మాన పత్రం అందిస్తున్న గ్రామస్తులు

శాలిగౌరారం, డిసెంబర్ 28 : మండలంలోని శాలిలింగోటం గ్రామంలో బెల్ట్ షాపులను పూర్తిగా నిషేధించాలని గ్రామస్తులు శనివారం ఏకగ్రీవంగా తీర్మానించారు. తీర్మాన పత్రాన్ని పంచాయతీ కార్యదర్శికి అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహించడం వల్ల యువకులు మద్యం సేవించి పెడదారి పడుతున్నారని, అరాచకాలు సృష్టిస్తున్నారని తెలిపారు. వారి ఆగడాలతో మహిళలు ఇబ్బందులు పడుతున్నందున గ్రామంలో బెల్ట్ షాపులను బంద్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇందుకు అధికారులు సహకరించాలని కోరారు.

## ప్రాణం తీసిన భూమి పంచాయితీ

### పంచాయితీలో పాల్గొని గుండెపోటుతో రైతు మృతి

గుర్రంపోడ్, డిసెంబర్ 28: గుండెపోటుతో రైతు మృతి చెందిన ఘటన మండలంలోని ఆమలూరు గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్ఐ పసుపులేటి మధు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కొండ నర్సింహ(44)కు రైతులు రాచమళ్ల శంకర్, రాచమళ్ల శ్రీశైలం, రాచమళ్ల అంతయ్యతో భూమి పంచాయితీ నడుస్తున్నది. ఈ విషయమై శుక్రవారం ఉదయం వ్యవసాయ భూమి వద్ద పంచాయితీ జరిగింది. దాంతో నర్సింహ టెన్షన్‌కు గురై కింద పడిపోయాడు. గమనించిన కుటుంబ సభ్యులు నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. మృతుడి భార్య కొండ పెద్దమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## విద్యుదాఘాతంతో విద్యార్థి మృతి

నేతాల కిరణ్(ఫైల్)

గుర్రంపోడ్, డిసెంబర్ 28: మండలంలోని మక్కపల్లి గ్రామానికి చెందిన నేతాల కిరణ్(14) శనివారం విద్యుదాఘాతంతో మృతి చెందాడు. ఎస్ఐ పసుపులేటి మధు తెలిపిన వివరాల ప్రకారం.. నేతాల కిరణ్ ఉదయం పళ్లు తోముకుంటూ మేడపైకి వెళ్లాడు. గోడకు ఆనుకొని ఉండగా పైనుంచి వెళ్తున్న 11 కేవీ విద్యుత్ లైన్ తగలడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. కిరణ్ కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. మృతుడి తండ్రి రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణపై నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వం :ఎమ్మార్పీఎస్

శాలిగౌరారం, డిసెంబర్ 28 : ఎస్సీ వర్గీకరణను అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదని ఎమ్మార్పీస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడ సునిల్‌మాదిగ, కళాకారుల కవాతు ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి కట్టెపాక శంకర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎస్సీవర్గీకరణను రాష్ట్రాలు చేసుకోవచ్చని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా దానిని అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం జాప్యం చేస్తుందని, ఇందుకు నిరసనగా ఫిబ్రవరి 3న హైదరాబాద్‌లో జరిగే 'లక్ష డప్పులు, వెయ్యి గొంతులు' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అదేరోజు డాక్టర్ ఏపూరి సోమన్న ఉమ్మడి నల్లగొండ జిల్లాలో చేపట్టే రథయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు బట్ట శ్రీను, సైదులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ప్రతిభావంతులకు బంగారు పతకం

నకిరేకల్, డిసెంబర్ 28 : నకిరేకల్ డిగ్రీ కళాశాల విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం కళాశాల టాపర్‌కు బంగారు పతకం అందించేందుకు ఏసీబీ హెడ్ కానిస్టేబుల్ చౌగాని యాదగిరిగౌడ్ తన కుమారుడు దివంగత శ్యాంప్రసాద్ జ్ఞాపకార్థం రూ.1.25లక్షలను విరాళంగా అందించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ బెల్లి యాదయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నకిరేకల్ మండలం పాలెంకు చెందిన యాదగిరిగౌడ్ ఇచ్చిన విరాళాన్ని కళాశాల పేరుతో బ్యాంకులో డిపాజిట్ చేసి వచ్చే వడ్డీతో ప్రతి సంవత్సరం కళాశాల టాపర్‌కు శ్యాంప్రసాద్ గౌడ్ పేరు మీద బంగారు పతకం అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. దాతకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

హాలియా, డిసెంబర్ 28 : హాలియా ప్రగతి మహావిద్యాలయంలో చదువుకున్న 2008 బ్యాచ్ టెన్త్ పూర్వ విద్యార్థులు శనివారం విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాతనబోయిన సురేశ్, నాగరాజు, నరేశ్, సిద్ధార్థరెడ్డి, నాగేంద్రబాబు, విజయ, రాజ్‌కుమార్, రాకేశ్‌రెడ్డి, లాలోజీ, ఉపాధ్యాయులు రాజు, జమీలా, వెంకటేశ్వర్లు, సైదులు, గౌస్, రాంరెడ్డి, జానీ పాల్గొన్నారు.

## డిజిటలైజేషన్‌తో సత్వర సేవలు

● సీనియర్ సివిల్ జడ్జి మంజులా సూర్యవర్

ఈ సేవ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జడ్జి మంజులా సూర్యవర్

నకిరేకల్, డిసెంబర్ 28 : డిజిటలైజేషన్‌తో సత్వర సేవలు పొందేందుకు వీలు కలుగుతుందని నకిరేకల్ సీనియర్ సివిల్ జడ్జి మంజులా సూర్యవర్ అన్నారు. శనివారం నకిరేకల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ సేవా కేంద్రాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. సాంకేతికత ద్వారా ప్రతి ఒక్కరికి న్యాయవ్యవస్థను దరి చేర్చేందుకు ఈ సేవా కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి షేక్ ఆరిఫ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పూజార్ల శంభయ్య, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, లీగల్ సర్వీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్షేత్ర పర్యటనకు వెళ్లిన ఎన్‌జీ కళాశాల విద్యార్థులు

విద్యార్థుల బస్సును ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ ఉపేందర్

రామగిరి, డిసెంబర్ 28: నల్లగొండలోని ఎన్జీ కళాశాల స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్, కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో కంప్యూటర్ సైన్స్ విద్యార్థులను శనివారం క్షేత్రపర్యటనకు వెళ్లారు. వీరంగా ఇన్ఫోసిస్ క్యాంపస్ సందర్శన కోసం వెళ్లారు. విద్యార్థుల బస్సును కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ సముద్రాల ఉపేందర్ ప్రారంభించారు.

## భూ సర్వేను సత్వరమే పూర్తి చేయాలి

● ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

నందికొండ, డిసెంబర్ 28 : తిరుమలగిరి సాగర్ మండలలో పైలెట్ ప్రాజెక్ట్‌గా చేపడుతున్న భూ సర్వేను సత్వరమే పూర్తి చేయాలని ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి సూచించారు. నాగార్జునసాగర్ హిల్‌కాలనీ విజయవిహార్ సమావేశ మందిరంలో శనివారం భూ సర్వేపై అదనపు కలెక్టర్ శ్రీనివాస్, సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసర్వే పారదర్శకంగా కొనసాగుతుందన్నారు. కొందరు రైతులు ఫారెస్ట్ భూములను సాగు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చింది, వాటిపై అధికారులతో చర్చించి రైతులకు న్యాయం చేస్తామన్నారు. సమావేశంలో సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, తాసీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

## జీవితాంతం దేశం కోసం పని చేసిన మన్మోహన్‌సింగ్

● ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

కొవ్వత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, డిసెంబర్ 28: మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ జీవితాంతం దేశం కోసం పని చేశారని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం రాత్రి పట్టణంలోని తన క్యాంపు కార్యాలయం నుంచి ఎన్ఎస్పీ క్యాంపు వరకు కొవ్వత్తులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మన్మోహన్ సింగ్